

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028



నెరవాటి స్టేడియంలో షటిల్ టోర్నమెంట్ ప్రారంభం




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 223 | పేజీలు - 08 | వెల - 05/- | ఆదివారం 09-08-2026


# ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా

మిగతా 2లో

### రాహుల్ గాంధీ ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే.. రోజుకు గంట కేటాయిస్తూ

# ఏం చేస్తారంటే?

- మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్, యోగా చేస్తానని వెల్లడి
- ఫిట్‌నెస్‌లో క్రమం తప్పకుండా చేయడమే కీలకమని వ్యాఖ్య
- ఎంత బిజీగా ఉన్నా వ్యాయామానికి సమయం ఇస్తానని వెల్లడి
- వ్యాయామంతో పాటు ఆహారం, జీవనశైలీ ముఖ్యమని సూచన



క్రమం తప్పకుండా వ్యాయామం చేయడమే తన ఫిట్ నెస్ రహస్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఇటీవల నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఓ నెటిజన్ తన ఫిట్‌నెస్ రొటీన్ గురించి అడగ్గా.. ఆయన తన వ్యాయామ అలవాట్లను వెల్లడించారు.

తాను మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్ చేస్తానని రాహుల్ తెలిపారు. ఇటీవల యోగాను కూడా తన వ్యాయామంలో భాగం చేసుకున్నట్లు చెప్పారు. ఇలా ఒకే రకమైన వర్కౌట్‌కు పరిమితం కాకుండా స్ట్రెంత్, ఏరోబిక్, కార్డియోపై దృష్టి పెడతానని వివరించారు.

మిగతాది 2లో

## త్వరలో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల

మంత్రి నారాయణ కీలక ప్రకటన




- వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఒక్క సీటు కూడా గెలవదన్న మంత్రి నారాయణ
- త్వరలోనే మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటన
- వైసీపీ నేతలు సైకోల్లా ప్రవర్తిస్తున్నారని తీవ్ర విమర్శ

### కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కర్నూలులో డీఎస్సీ

# విజేతల భారీ ర్యాలీ

తమ నియామకాలపై దుష్ప్రచారాన్ని ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు

- మెగా డీఎస్సీ 2025కి మద్దతుగా టీచర్ల భారీ ర్యాలీ
- కర్నూలులో 'ఆత్మగౌరవ ర్యాలీ' నిర్వహించిన నూతన ఉపాధ్యాయులు
- ప్రతిభతోనే ఉద్యోగాలు సాధించామని, లంచాలు ఇవ్వలేదని స్పష్టీకరణ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రదర్శన



మెగా డీఎస్సీ 2025 నియామకాలపై వైసీపీ వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, తమ ఆత్మగౌరవాన్ని చాటుకునేందుకు నూతన ఉపాధ్యాయులు రోడ్డెక్కారు. కర్నూలు నగరంలో శనివారం 'ఆత్మగౌరవ ర్యాలీ' పేరుతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కర్నూలు నగరంలోని చారిత్రాత్మక కొండారెడ్డి బురుజు

# ఏపీపై ఎల్‌నినో పంజా..

## కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శ
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి
- రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు
- వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను విరుస్తామని హెచ్చరిక



ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు.

మిగతాది 2లో

# కేసీఆర్ చేసినన్ని

## యాగాలు దేశంలో ఎవరూ చేసి ఉండరు: కేటీఆర్



- ముఖ్యమంత్రి రేవంత్‌కు వ్యవసాయంపై అవగాహన శూన్యమన్న కేటీఆర్
- నీటి హక్కుల పరిరక్షణ కోసం మరో ఉద్యమానికి సిద్ధమన్న కేటీఆర్
- 24 గంటల కరెంటు ఇస్తున్నట్లు నిరూపించాలని సవాల్
- ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ తీవ్ర పోరాటం చేస్తుందని వెల్లడి

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించినన్ని యాగాలు దేశంలో మరెవరూ చేసి ఉండరని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దైవబలం సిద్ధించాలంటే ముందుగా మానవ ప్రయత్నం ఉండాలని, యాగాలు నిర్వహిస్తూనే ప్రభుత్వాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు దేవాలయాలకు వెళ్లడాన్ని ఎగతాళి చేయడం సరికాదన్నారు.

మిగతాది 2లో



### హైదరాబాద్ మియాపూర్‌లో పేలిన

# బెలూన్ సిలిండర్..

- మియాపూర్ జీఎస్ఎం మాల్ వద్ద పేలిన బెలూన్ గ్యాస్ సిలిండర్
- ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు
- గాయపడిన వారిలో ఐస్ క్రీమ్ బండి యువకుడి పరిస్థితి విషమం

హైదరాబాద్‌లోని మియాపూర్ పరిధిలో శనివారం గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక జీఎస్ఎం మాల్ సమీపంలో బెలూన్లలో గ్యాస్ నింపేందుకు ఉపయోగించే సిలిండర్

మిగతాది 2లో

# రాజమండ్రి ఘటన: వైద్య

## విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమం

- సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు
- అప్నియా టెస్ట్ నిర్వహణకు ప్రయత్నించగా స్పందించని శరీరం
- ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు వివరిస్తున్న వైద్యులు



రాజమండ్రిలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పీజీ వైద్య విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ప్రస్తుతం ఆమె సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. శనివారం వైద్యులు ఆమెకు అప్నియా పరీక్ష నిర్వహించేందుకు ప్రయత్నించగా, శరీరం సహకరించకపోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం కుటుంబ సభ్యులకు వివరిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో ప్రియాంక డెర్మటాలజీ విభాగంలో పీజీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. ఆగస్టు 3వ తేదీ రాత్రి, తోటి విద్యార్థితో కలిసి సినిమా చూసి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో

మిగతా 2లో

# కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కర్నూలులో డీఎస్సీ విజేతల భారీ ర్యాలీ



కర్నూలు నగరంలోని చారిత్రాత్మక కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, జిల్లా పరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది. ఉపాధ్యాయుల హక్కులు, పారదర్శక నియామకాలకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాలు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. "థ్యాంక్యూ సీఎం సార్.. థ్యాంక్యూ లోకేశ్ సార్" అంటూ నినాదాలు చేస్తూ, తమ నియామకాలకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చిత్రాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తాము ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివి, పూర్తి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు సాధించామని స్పష్టం చేశారు. తమ నియామక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, తాము ఎవరికీ లంచాలు ఇచ్చి ఉద్యోగాలు పొందలేదని అన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ తమపై, ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని, ఈ అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ 2025 నియామకాలలో స్పోర్ట్స్ కోటా, పేపర్ లీక్ అంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని, విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేదని ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పలుమార్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, తమ నియామకాలపై జరుగుతున్న కుట్రలను ఖండిస్తూ ఉపాధ్యాయులు స్వయంగా ర్యాలీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్



వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. "పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరపున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు. కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు: 1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి. 2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి. 3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి. 4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి. 5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి. 6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి. 7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి. తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. "ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

-----------------------------------------

# ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు.
ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## రాహుల్ గాంధీ ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే..

# రోజుకు గంట కేటాయిస్తూ ఏం చేస్తారంటే?

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడమే తన ఫిట్ నెస్ రహస్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఇటీవల నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఓ నెటిజన్ తన ఫిట్‌నెస్ రొటీన్ గురించి అడగ్గా.. ఆయన తన వ్యాయామ అలవాట్లను వెల్లడించారు. తాను మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్ చేస్తానని రాహుల్ తెలిపారు. ఇటీవల యోగాను కూడా తన వ్యాయామంలో భాగం చేసుకున్నట్లు చెప్పారు. ఇలా ఒకే రకమైన వర్కౌట్‌కు పరిమితం కాకుండా స్ట్రెంత్, ఏరోబిక్, కార్డియోపై దృష్టి పెడతానని వివరించారు.
ఫిట్‌నెస్ కోసం రోజుకు గంట సమయం కేటాయిస్తానని రాహుల్ చెప్పారు. ఖాళీ సమయం దొరికినప్పుడు మాత్రమే వ్యాయామం చేయడం కాకుండా.. తన రోజువారీ జీవితంలోనే దానికి ప్రత్యేక స్థానం కల్పించానని తెలిపారు. ఎంత బిజీగా ఉన్నా వ్యాయామాన్ని మాత్రం వాయిదా వేయనని చెప్పారు. అవసరమైతే రాత్రి 11 గంటలకు కూడా వ్యాయామం చేస్తానని పేర్కొన్నారు. ఫిట్‌నెస్ కోసం అనువైన సమయం కోసం ఎదురుచూడకుండా.. మనమే సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. అసలైన సీక్రెట్ మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్, రన్నింగ్, యోగా కంటే తన ఫిట్‌నెస్‌లో ముఖ్యమైన విషయం పట్టుదల, క్రమం తప్పకుండా కొనసాగించడమే అని రాహుల్ తెలిపారు. కొన్ని రోజులు ఉత్సాహంగా వ్యాయామం చేసి.. ఆ తర్వాత నెలల తరబడి మానేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని చెప్పారు. నిరంతరం చేస్తూ ఉంటేనే దాని ఫలితం క్రమంగా పెరుగుతుందని వివరించారు. వ్యాయామం ఒక్కటే సరిపోదు ఫిట్‌నెస్ కోసం కేవలం వ్యాయామంపైనే ఆధారపడటం సరిపోదని రాహుల్ అన్నారు. ఆహారం, వ్యాయామం, జీవనశైలి.. మూడింటినీ బ్యాలెన్స్‌డ్‌గా చూసుకోవాలని సూచించారు. ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికంగా మద్యం తాగుతూ లేదా తరచూ అనారోగ్యకరమైన చిరుతిళ్లు తింటూ కేవలం వ్యాయామం చేయడం వల్ల ఆశించిన ఫలితాలు రావని పేర్కొన్నారు. మొత్తంగా ఫిట్‌నెస్‌ను ఒక వ్యాయామానికి పరిమితం చేయకుండా.. మంచి ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని కలిపి కొనసాగించడమే ముఖ్యమని రాహుల్ సూచించారు.

## హైదరాబాద్ మియాపూర్‌లో పేలిన

# బెలూన్ సిలిండర్.. నలుగురికి గాయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా పేలడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం రేగింది. మాల్ వద్ద బెలూన్లు విక్రయించే వ్యక్తి వద్ద ఉన్న సిలిండర్ పేలడంతో సమీపంలో ఉన్న నలుగురు గాయపడ్డారు. వీరిలో ఐస్ క్రీమ్ బండి నడుపుకునే ఓ యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అతడిని వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒక కళాశాల విద్యార్థిని, ఒక ఐటీ ఉద్యోగినితో పాటు మరో వ్యక్తి ఉన్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# కేసీఆర్ చేసినన్ని యాగాలు దేశంలో ఎవరూ చేసి ఉండరు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు దేవాలయాలకు వెళ్లడాన్ని ఎగతాళి చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయం, రైతాంగ సమస్యలపై కనీస అవగాహన లేదని ఆయన ఆరోపించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి, ఆ జిల్లాకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుంటే ఇక్కడి ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. గోదావరి బోర్డు సమావేశంపై ప్రభుత్వ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్ర శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ 24 గంటల విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. 'హైడ్రా' పేరుతో పేదలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. నీటి హక్కుల పరిరక్షణ కోసం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ తరహాలోనే మరో భారీ పోరాటానికి సిద్ధమవుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# రాజమండ్రి ఘటన: వైద్య

## విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఇద్దరు యువకులు ప్రయాణిస్తున్న కారు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టి, ప్రియాంకపై నుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆమెను రాజమండ్రిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు కారణమైన సురవరపు దుష్యంత్, ఆంద్రూ విలియం జోసెఫ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వీరిపై భారతీయ న్యాయ సంహిత కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# త్వరలో మెగా జాబ్

## క్యాలెండర్ విడుదల: మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో త్వరలోనే మెగా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించారు. ఇదే సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని, సున్నా స్థానాలకే పరిమితం కావాల్సి ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. శనివారం నెల్లూరులో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఒక గొడ్డలి పార్టీ అని, ఆ పార్టీ నేతలు సైకోల్లా ప్రవర్తిస్తున్నారని నారాయణ మండిపడ్డారు. ఉన్నత న్యాయస్థానాలు హెచ్చరించినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదని విమర్శించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని వైసీపీ నేతలు డిమాండ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 16,000 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నందుకా లోకేశ్ రాజీనామా చేయాలని కోరుతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం ప్రాజెక్టు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ధర్నాలకు దిగుతోందని నారాయణ ఆరోపించారు. ఆ పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు సొంత పార్టీ నేతల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోందని, 'మావిగన్' అంటూ చేస్తున్న రాద్ధాంతాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.

# మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ..

శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రధానమంత్రి నరేంద్ర



మోదీతో సమావేశమైన మరుసటి రోజే కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు బాదల్ మద్దతు ప్రకటించారు. దీంతో, పంజాబ్‌లో బీజేపీ – అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తోందనే చర్చలు ఊపందుకున్నాయి. ప్రధానితో జరిగిన భేటీ సానుకూలంగా జరిగిందని, పంజాబ్ అభివృద్ధి, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కూటమి పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన అకాలీదళ్, ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో మళ్లీ కమలం పార్టీతో జతకట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పునర్విభజనపై కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతు పలకడం కూడా ఈ పొత్తు సంకేతాలలో భాగమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీ పంజాబ్ రాజకీయాల్లో కొత్త మైత్రికి దారితీస్తుందనే చర్చలు జోరందుకున్నాయి.

# మార్పు కోసం సిపిఐ పాదయాత్రలు.






పల్లె వెలుగు నంద్యాల రూరల్.నంద్యాల పట్టణంలోనీ విసీ కాలనీలో.దేవనగర్ లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో 2 వ రోజు పాదయాత్ర నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలో అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ కోరారు. ఈ పాదయాత్రలో సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మి దేవి, ఏ ఐ టి యు సి నంద్యాల పట్టణ కార్యదర్శి ధనుంజయ్, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరినాథ్, మహిళా సమాఖ్య నాయకులు సరోజమ్మ, సావిత్రి, కరిష్మా, ప్రచారంలో నాయకత్వం వహించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ ˘హటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెండ్ల ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇంటికి ఐదు లక్షలు ఇవ్వాలని, విసీ కాలనీ దేవ నగర్ లో ఇంటి ఇంట ప్రచారం నిర్వహిస్తూ దేవ నగర్ మసీద్ సెంటర్లో ముగించడం జరిగింది.ఈనెల 17వ తారీఖున జరపతల పెట్టిన చలో కలెక్టరేట్ కార్యాలయం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విసీ కాలనీ దేవ నగర్ ఇంటి స్థలాల అర్జీదారులు సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి దేవస్థాన స్థలాన్ని కాపాడాలి

### హంద్రీ--నీవా అధికారులు వేసిన హద్దులను వెంటనే తొలగించాలి

### ఆలయ ధర్మకర్త ఎం.వి. భవాని శంకర్ విజ్ఞప్తి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని బంగారుపేటలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి సంబంధించిన స్థలాన్ని తక్షణమే పరిరక్షించాలని ఆలయ ధర్మకర్త ఎం.వి. భవాని శంకర్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. హంద్రీ--నీవా జల స్రవంతి అధికారులు ఆలయ పరిధిలోని స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను వెంటనే తొలగించి, దేవస్థాన భూమికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన స్థలంపై ఎలాంటి వివాదాలకు తావులేకుండా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు. ఆలయానికి సంబంధించిన భూమి హక్కులను, సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి రికార్డులను నమోదు చేయాలని కోరారు. దేవుని మాన్యాలు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు స్పందించి, ఆలయ స్థలాన్ని కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టి న్యాయం చేయాలని భవాని శంకర్ కోరారు.




## తిరుమలలో కోటపాడు ‘శ్రీ వీరభద్ర భజన మండలి’ ఆధ్యాత్మిక భజనలు

సిరివెళ్ళ పల్లె వెలుగు ఆగస్టు 08 : తిరుమల తిరుపతి దేవస్థానముల ఆదేశాల మేరకు





తిరుమలలో భజన కార్యక్రమం. సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన ‘శ్రీ వీరభద్ర భజన మండలి’ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. వేకువజామున బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవతో భక్తులను మేల్కొల్పుతూ, సాయంత్రం వేళ భక్తిగీతాలతో, ధూపదీప నైవేద్యాలతో శ్రీవారిని ఆరాధిస్తూ ఆధ్యాత్మిక సౌరభాన్ని వెదజల్లారు. దేవాలయాల్లో పూజలు చేయడమే కాకుండా భజనల ద్వారా భక్తిభావాన్ని చాటడం గొప్ప ఆధ్యాత్మిక సాధన అని, దేహమే దేవాలయమని, మనసును నిర్మలంగా ఉంచుకుని త్రికరణ శుద్ధితో దైవాన్ని ఆరాధించాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. భక్తులను ఎంతగానో ఆకట్టుకున్న ఈ భజన కార్యక్రమాల్లో భజన గురువు కల్లూరి శేషకృష్ణారెడ్డి, సభ్యులు నాగమల్లేశ్వర్ రెడ్డి, బుజ్జి తిమ్మయ్య, లీలావతి, మల్లీశ్వరి, సుజాత, నరసమ్మ, లక్ష్మీదేవి, రామక్క తదితరులతో పాటు పలువురు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజన కార్యక్రమం నిర్వహించడం ద్వారా మనసు సంతోషంగా ఉంటుందని అదేవిధంగా రక్తప్రసరణ బాగా జరుగుతుందని హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు.

# నెరవాటి స్టేడియంలో షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

- నెరవాటి స్టేడియంలో ఘనంగా షటిల్ పోటీలు ప్రారంభం.
- టాస్ వేసి పోటీలను ప్రారంభించిన నెరవాటి సోదరులు.
- 30, 40, 50 విభాగాల్లో డబుల్స్ పోటీలు.







నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 08. (పల్లె వెలుగు):, నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి స్టేడియం నందు శనివారం షటిల్ టోర్నమెంట్స్ ప్రారంభించినట్లు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ నెరవాటి లక్ష్మయ్య, శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ వినోద్ కుమార్లు టాస్ వేసి సెటిల్ టోర్నమెంట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ నెరవాటి పెద్ద స్వామి వర్ధంతి పురస్కరించుకొని స్టేడియంలో ఆడుతున్న క్రీడాకారులకు శనివారం షటిల్ టోర్నమెంట్స్ ప్రారంభించామన్నారు. ఈ టోర్నమెంట్లోడబుల్స్ 30 ప్లస్, 40 ప్లస్ ,50 ప్లస్, త్రిబుల్ పోటీలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,సత్య,హరీష్ కుమార్,లక్ష్మీకాంత్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,వెంకటరామిరెడ్డి,వెంకటేష్,డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,మహేష్ యాదవ్, డాక్టర్ అలీ భాష ,దేవ్ , ఇమ్మిడి రామకృష్ణ , నాయక్, విక్రమ్, షఫీ, రాజు, అరవింద్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగికి నరకం చూపిస్తున్న క్లర్క్ అవినీతి!

### కలెక్టర్ స్పందించకపోతే ప్రాణత్యాగమే శరణ్యమని బాధితుడి హెచ్చరిక



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మెడికల్ కాలేజీలో ఏళ్లతరబడి నిష్కళంకమైన సేవలు అందించిన ఒక ఉద్యోగికి రిటైర్మెంట్ తర్వాత అధికారుల లంచగొండితనం, నిర్లక్ష్యం నరకం చూపిస్తున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం రిటైర్ అయినా రావాల్సిన హక్కుల డబ్బుల కోసం వృద్ధాప్యంలో కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి రావడం ప్రభుత్వ యంత్రాంగపు దారుణ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ తొక్కిపెట్టిన జు3 సెక్షన్ క్లర్క్:**

కర్నూలు బి-క్యాంప్‌కు చెందిన దేశాయ్ రామకృష్ణ రెడ్డి మెడికల్ కాలేజీలోని బయోకెమిస్ట్రీ విభాగంలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేసి 30 నవంబర్ 2020న పదవీ విరమణ పొందారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే చెల్లించాల్సిన ?3,41,066/- రిటైర్మెంట్ బకాయిలు మరియు ?1,50,085/- ఇతర అలవెన్సులను కాలేజీలోని జు3 సెక్షన్ క్లర్క్ శ్రావణి కావాలనే తొక్కిపెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుడి నుంచి ఆశించిన లంచాలు అందలేదనే కక్షతోనే ఫైలును ముందుకు కదలకుండా తొక్కిపెట్టి, మానసికంగా వేధిస్తున్నారని బాధితుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నా కరగని గుండెలు:**

బాధితుడు రామకృష్ణ రెడ్డికి 22-09-2022న గుండె/మేజర్ సర్జరీ జరిగింది. ప్రాణాపాయ స్థితిలో ఉండి, మందుల ఖర్చులకు కూడా డబ్బుల్లేక అల్లాడుతున్నప్పటికీ అధికారుల్లో కనీస మానవత్వం నశించింది. 28-06-2024, 19-06-2024, 24-11-2025 తేదీల్లో కలెక్టరేట్ ప్రజావాణిలో అర్జీలు ఇచ్చినా, ఉన్నతాధికారులు క్లర్క్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**సస్పెండ్ చేయాల్సిందే.. బదిలీతో సరిపెడితే ఊరుకోం!**

తనకు రావాల్సిన సొమ్ము తక్షణమే విడుదల చేయకపోతే, తనకు జరిగే ఏ అన్యాయానికైనా సంబంధిత జు3 సెక్షన్ క్లర్క్ శ్రావణి, కాలేజీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని రామకృష్ణ రెడ్డి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, సదరు క్లర్క్‌ను సస్పెండ్ చేసి, శాఖాపరమైన విచారణ జరిపి, బాధితుడి బకాయిలను వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేస్తున్నారు.

**బాధితుడి సమాచారం:**

బాధితుడు: దేశాయ్ రామకృష్ణ రెడ్డి (రిటైర్డ్ ల్యాబ్ అసిస్టెంట్, బయో కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్)

బాధ్యురాలు: శ్రావణి (జు3 సెక్షన్ క్లర్క్, కర్నూలు మెడికల్ కాలేజీ)

రావాల్సిన మొత్తాలు: ?3,41,066/- మరియు ?1,50,085/-

బాధితుడి సంప్రదింపు సంఖ్య: 7660800859

# ఆత్మకూరు ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థినులకు కిట్లు పంపిణీ చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే

### సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని వెల్లడి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో బాలికల విద్యాభివృద్ధి, వారి సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఆత్మకూరులోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో శుక్రవారం ప్రభుత్వం అందించిన ప్రత్యేక కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఎంపవర్‌మెంట్ అధికారి ఎం.వి. శివారెడ్డితో కలిసి విద్యార్థినులకు కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థినులకు ఉపయోగపడేలా ట్రంక్ బాక్స్, ప్లేట్, గ్లాస్, బెడ్‌షీట్, కార్పెట్, టర్కీ టవల్, స్వెటర్, నైట్‌డ్రెస్ తదితర నిత్యోపయోగ వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు.

**సొంత నిధులతో మినరల్ వాటర్ సదుపాయం:**

అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ??డుతూ.. వసతి గృహాల్లో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థినుల ఆరోగ్య శ్రద్ధను దృష్టిలో ఉంచుకుని, తన సొంత నిధులతో హాస్టల్‌లో మినరల్ వాటర్ (తాగునీటి) సదుపాయాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ



ఇచ్చారు. విద్యార్థినులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువులో రాణించి తల్లిదండ్రులకు, హాస్టల్‌కు, శ్రీశైలం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని జిల్లా అధికారి ఎం.వి. శివారెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కె.సి. రాముడు, బట్టు వెంకన్న, రాజారావు, రాజు, విజయ్‌బాబు, సుధారాణిలతో పాటు పలువురు స్థానిక నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ--కోదాడ పల్లె వెలుగు బస్సుపై ప్రయాణికుల ఆవేదన

సూర్యాపేట జిల్లా ప్రతినిధి । ఆగస్టు 8 । మిర్యాలగూడ నుంచి కోదాడకు సాయంత్రం 6 గంటలకు నడిచే పల్లె వెలుగు బస్సు పలు స్టాప్‌ల వద్ద ప్రయాణికులను ఎక్కించుకోకుండా వేగంగా వెళ్లిపోతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లె వెలుగు బస్సు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రయాణికులకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, బస్సు నిర్ణీత స్టాప్‌ల వద్ద ఆగకుండా వెళ్లడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. బస్సు నడిపే తీరుపైనా ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇష్టానుసారంగా కటింగ్‌లు ఇస్తూ వేగంగా నడపడం వల్ల భద్రతపై కూడా ఆందోళన నెలకొంటోందని చెబుతున్నారు. మిర్యాలగూడ--కోదాడ మార్గంలోని ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కోదాడ డిపో అధికారులు వెంటనే స్పందించి, సాయంత్రం 6 గంటల బస్సు పనితీరుపై పరిశీలన చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.

## నిజాయితీ ఉంటే డీఎస్సీపై సీబీఐ విచారణ వేయండి!... ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష.స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవకతవకలపై సూటి ప్రశ్నలు.

### పీపీ నాగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డిల సంఘీభావం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. "డీఎస్సీ 2025 ఉపాధ్యాయ నియామకాలను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ధైర్యం ఉంటే సీబీఐ విచారణకు ఆదేశించి తమ నిజాయితీని నిరూపించుకోవాలి" అని ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నంద్యాల గాంధీ చౌక్ సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా




ఆధ్వర్యంలో ఈ దీక్షలు కొనసాగుతున్నాయి. మూడో రోజు దీక్షలకు నంద్యాల మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, నిరుద్యోగ యువత, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ నిరసనకు వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ పీపీ నాగిరెడ్డి, నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి,..... హాజరై పూర్తి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది అభ్యర్థులు రాత్రింబవళ్లు కష్టపడి డీఎస్సీ పరీక్షలు రాశారన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం స్పోర్ట్స్ కోటా పేరుతో అర్హత లేని వారికి అడ్డగోలుగా నియామకాలు చేపట్టిందని ఆరోపించారు. అక్రమాలు వెలుగులోకి వచ్చాక హడావుడిగా 475 జీవోను రద్దు చేయడంలో ఉన్న ఆంతర్యమేమిటి?" అని సూటిగా ప్రశ్నించారు.

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగేది లేదు:

బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడారని విమర్శించారు. అభ్యర్థుల ఆరోపణలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆపదని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, నంద్యాల మండలం వైసిపి అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, రాష్ట్ర వైసీపీ రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి,రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా వైసీపీ సెక్రటరీ శివనాగిరెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజు, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసిపి ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు మరియు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు కోఆప్షన్ సభ్యులు మండల వైసిపి నాయకులు కార్యకర్తలు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# వర్షం పడక ,నీళ్లు రాక ఆలస్యమైన వరి సాగు

## వరిసాగు లేక కలతప్పిన రాయల కోనసీమ







దొర్నిపాడు ఆగస్టు 8 పల్లె వెలుగు న్యూస్ ఎవరుణదేవునికరుణలేకవరిసాగుఆలస్యం కావడంతోరాయలకోన సీమగపిలువబడే రాయలసీమ వరి సాగు లేక కళతప్పింది,కేసీ కాలువ పరివాహక ప్రాంతం వర్షాలు లెక డ్యామ్ నిండక కేసీ కాలువకునీళ్లు రాకపోవడం తోఅన్న దాతలు వరి సాగు చేయడం ఆలస్యం అవుతుంది వర్షాలు సకాలంలో పడి డ్యాములు, చెరువులు, గుంటలు నిండి ఉంటే ఈపాటికి వరిసాగుకురైతులు నారు పోసి దమ్ము ,చేసుకుంటూ,వరి నాట్లు వేసుకుంటూ,రైతుకూలీలుబిజీగఉండేవారు,ముఖ్యం గదొర్నిపాడుమండలం లొ పూర్తి 11గ్రామాలు కేసీ నీటి ఆధారిత పైనే రైతన్నలు వ్యవసాయం చేస్తారు.గత సంవత్సరం ఈ సమయానికివరి నాట్లురైతులువేసేవారువ్యవసాయ కూలీలకు ఉపాధి దొరికేది బెంగాల్ రాష్ట్రం నుండి కూడ వలస వచ్చిన వ్యవసాయ కూలీలు ఉపాధి పొందేవారు. గతసంవత్సరంఈమాసంలొఎర్రటిఉషా కిరణాల తేజస్సుకు, కోన సీమను తలపించే లా ఆకుపచ్చ లొ ఉన్న వరి పంట ప్రకృతి తేజస్సు అందాల ప్రకృతిని ప్రేమికులు ఎంతో అశ్వదించే వారు. నేడు అలాంటి వాత వరణం లెక కేసీ పరివాహక ప్రాంతం కలహీనంగా కనుపడుతుంది. వరుణుడు కరుణించి వర్షా లు పడి డ్యాములు నిండితే మనం మారలా ఆ రాయలకొనసీమ అందాలనుచూడగలం. లేకుంటే ఆ కోనసీమ

# శ్రీశైలం ఐటీడీఏ రాష్ట్ర కమిటీలో మాజీ జెడ్పిటిసి నారాయణమ్మకు స్ధానం..



పాణ్యం ఆగస్టు 8 పల్లె వెలుగు : ఆదిమ గిరిజన (చెంచుల) అభివృద్ధి కోసం పని చేస్తున్న శ్రీశైలం ఐటీడీఏ రాష్ట్రస్థాయి కమిటీలో అనధికార సభ్యురాలుగా పాణ్యం మండలం మాజీ జడ్పిటిసి నారాయణమ్మను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ఈ పదవి దక్కేలా వెన్నండి ఉండి నడి పించినందుకు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నారాయణమ్మ మాట్లాడుతూ నంద్యాల జిల్లా లోని గిరిజనులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గిరిజన (చెంచు) ప్రజలకు సేవ చేస్తూ,వారి ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# శ్రీ వాసాపురం ఆలయం లో విశేష పూజలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం



వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి కర్నూలు, కడప, నంద్యాల, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ధూప దీప నైవేద్యాలతో కుంకుమార్చన పూజలు చేశారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అల్పాహారము ఏర్పాటు చేశారు.

# డీఎస్సీ అక్రమ నియామకాలు, ప్రశ్నపత్రం లీకేజీపై పోరాటం కొనసాగిస్తాం


ఎమ్మిగనూరు, ఆగస్టు 8 (పల్లె వెలుగు): విద్యార్థులు, నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థుల సమస్యల



పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మూడు రోజులుగా కొనసాగిన రిలే నిరాహార దీక్షలు శనివారం ముగిశాయి. దీక్ష విరమణ కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి మణిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉద్యమకారులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మణిరెడ్డి మాట్లాడుతూ డీఎస్సీలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ నియామకాలు, ప్రశ్నపత్రం లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విద్యార్థులు, యువజన విభాగాల నాయకులు, నిరుద్యోగులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్సీ అవకతవకలు, అక్రమ నియామకాలు, ప్రశ్నపత్రం లీకేజీపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఆగస్టు 10న నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీకి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని విద్యార్థులు, యువకులు, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, పట్టణ, మండల యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సున్నిపెంట ఆక్రమణలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి.

- కేటగిరీల వారీగా ఆక్రమణల వివరాలను పక్కాగా పరిశీలించండి.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. సున్నిపెంటలోని ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో కలిసి సున్నిపెంటలోని ఆక్రమణలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ ల్యాండ్ అండ్ సర్వే ఎడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, సున్నిపెంట పరిధిలోని ఆక్రమణలకు సంబంధించి అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, భూ సర్వే వివరాలను ఆధారంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆక్రమణలకు సంబంధించి ఎంతమంది ఉన్నారు, వారిలో అనుమతులు ఉన్నవారు ఎంతమంది, అనుమతులు లేకుండా ఉన్నవారు ఎంతమంది అనే వివరాలను కేటగిరీల వారీగా నమోదు చేసి నివేదిక రూపొందించాలన్నారు. అలాగే ఏ పి ఎల్, బి పి ఎల్ కుటుంబాల సంఖ్య, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నవారు, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు, గతంలో ఎవరికైనా పట్టాలు జారీ చేశారా లేదా అనే అంశాలను కూడా పరిశీలించి డేటాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గతంలో జరిగిన పరిశీలనలు, సంబంధిత కేసులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కోర్టు కేసుల పరిధి, అందుబాటులో ఉన్న రికార్డులు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గతంలో జరిగిన సమీక్ష సమావేశాల మేరకు చేపట్టిన డేటా సెగ్రిగేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన ఆక్రమణలకు సంబంధించి వాటి స్వభావం, అర్హతలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిబంధనలు తదితర అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణకు (రెగ్యులరైజేషన్) అవకాశం ఉన్న అంశాలను స్పష్టంగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. అలాగే హైకోర్టులో కొనసాగుతున్న కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫున సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్‌కు అవసరమైన వాస్తవ వివరాలను సంబంధిత రికార్డుల ఆధారంగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, సర్వే శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సగం కడుపుకే అన్నం పెట్టి సర్దుకోమంటే ఎలా?

- శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో సగం పనులకే పరిమితమైన రోడ్డు నిర్మాణం..ూ+=ూ లో మాత్రం 'పూర్తి'!
- సగం కాలనీలోనే లైట్ల వెలుగులు.. గాఢాంధకారంలో మిగతా నివాసుల నరకయాతన!
- కమిషనర్ గారు దయాహృదయంతో స్పందించాలని కాలనీవాసుల కన్నీటి విజ్ఞప్తి!





**కర్నూలు (ప్రతినిధి): "సగం కడుపుకు అన్నం పెట్టి.. ఇక మిగతాది సర్దుకుపోండి అని చెప్పినట్లు ఉంది మా పరిస్థితి!" -- ఇది శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ (35వ వార్డు, ) నివాసుల గుండెల నుంచి వస్తున్న తీవ్ర దయనీయమైన ఆవేదన. నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న మహానగర పాలక సంస్థ యంత్రాంగం.. తమ కాలనీ పట్ల మాత్రం తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తోందని స్థానికులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అరకొరగా ఆగిపోయిన పనులను దయతో పూర్తి చేయాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నారు.** కమిషనర్ గారి దయ కోసం కాలనీవాసుల ఎదురుచూపు: శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో సగానికి ఆగిపోయిన రూ. 30 లక్షల రోడ్డు పనులు! సగం వెలుగులు.. మిగతాది కమ్మేసిన గాఢాంధకారం: సగం ప్రాంతంలోనే వీధి దీపాలు వెలుగుతుండటంతో, మిగతా వీధుల ప్రజలు చీకట్లో భయాందోళనతో ఇబ్బందులు పడుతున్నారు. మొదటి అడుగే బురదలో కుంగిపోతే ఎలా?: "ఆరంభంలోనే ఈ నరకయాతన అనుభవిస్తుంటే మాకు పూర్తి ఆనందం, సౌకర్యం ఎప్పుడు దక్కుతుంది?" అని నివాసుల ఆవేదన. ూ+=ూ పోర్టల్‌లో అబద్ధాల మాయాజాలం: క్షేత్రస్థాయిలో పనులు సగమే అయినా, రికార్డుల్లో మాత్రం సంపూర్ణంగా పూర్తయినట్లు నమోదు! నరకయాతనలో కాలనీవాసులు.. ఆరంభంలోనే ఆగిన ఆశలు! కాలనీ అభివృద్ధి పనులను, రహదారి సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని అధికారులు మాట ఇచ్చి పనులు ప్రారంభించారు. కానీ క్షేత్రస్థాయికి వచ్చేసరికి ఆ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. రోడ్డు పనులు సగం కాగానే నిలిచిపోవడంతో కాలనీకి వెళ్లే మొదటి అడుగే బురదమయంగా మారింది. తొలి అడుగే గుంతల్లో, నీళ్లలో కుంగిపోతుంటే.. తమ ప్రయాణానికి సుఖమయమైన ముగింపు ఎప్పుడు దక్కుతుందనే బాధాకరమైన ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది.

సగం వెలుగులు.. సగం చీకట్లు! రహదారుల పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడమే కాకుండా వీధి దీపాల ఏర్పాటులోనూ తీవ్ర పక్షపాతం, నిర్లక్ష్యం కనిపిస్తోంది. కాలనీలో కేవలం సగం ప్రాంతంలో మాత్రమే వీధి దీపాలు వెలుగుతుండగా, మిగతా సగం కాలనీ చీకటిలో కొట్టుమిట్టాడుతోంది. చీకటి పడితే చాలు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడిందని, రాత్రి వేళల్లో చిన్న పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు రాకపోకలు సాగించలేక భయాందోళన చెందుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పనులన్నీ పూర్తిస్థాయిలో చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కానీ ఇక్కడ జరుగుతున్న తీరు చూస్తుంటే ఆకలితో ఉన్నవాడికి సగం కడుపుకే అన్నం పెట్టి మిగతాది సర్దుకోమన్నట్లుంది. కొద్ది ప్రాంతానికే రోడ్డు వేసి, సగం భాగంలో మాత్రమే వీధి దీపాలు వేసి వదిలేశారు. చీకట్లో నడవలేక రోజు నరకం చూస్తున్నాం. ఇది మా దుస్థితిపై అధికారులకు కనికరం లేకపోవడమే!"

**-- శ్రీ గోడల ఆంజనేయ స్వామి కాలనీ నివాసులు**

ూ+=ూ పోర్టల్‌లో మాయాజాలం! అన్నింటికంటే మిన్నగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (ూ+=ూ) పోర్టల్‌లో కాలనీ రోడ్డు పనులన్నీ సంపూర్ణంగా పూర్తయినట్లు అధికారులు చూపిస్తుండటం మరింత విచారకరం. క్షేత్రస్థాయిలో సగం పనులే ముగిసినప్పటికీ, కాగితాల్లో మాత్రం పనులన్నీ పూర్తయ్యాయని నమోదు చేయడం వల్ల పై అధికారులకు ఇక్కడి నరకయాతన తెలియకుండా పోతోంది. ఆగిపోయిన పనులను పూర్తి చేయకుండా రికార్డుల్లో పూర్తయినట్లు చూపిస్తే తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలని కాలనీవాసులు వాపోతున్నారు. ?? అభివృద్ధి పనుల వివరాలు (శిలాఫలకం ఆధారంగా): పని పేరు: డబ్ల్యూబీఎం (ఔడీవీ) రోడ్డు నిర్మాణం (35వ వార్డు, అంచనా విలువ: రూ. 30.00 లక్షలు (సాధారణ నిధులు) శంకుస్థాపన తేదీ: 24-04-2026 పర్యవేక్షణ యంత్రాంగం: కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఱ ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ గారు దయాహృదయంతో స్పందించాలని కన్నీటి విన్నపం! ?? శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ నివాసులు పడుతున్న ఈ నరకయాతనను, వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకుని మహానగర పాలక సంస్థ కమిషనర్ గారు ప్రత్యేక దృష్టి సారించాలి. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ూ+=ూ పోర్టల్‌లో ఉన్న తప్పుడు సమాచారాన్ని సరిదిద్ది, అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్డు పనులతో పాటు కాలనీ అంతటా వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి చీకట్ల నుంచి ఉపశమనం కలిగించాలని శ్రీ గోడల ఆంజనేయ స్వామి కాలనీవాసులు సవినయంగా వేడుకుంటున్నారు. -- శ్రీ గోడల ఆంజనేయ స్వామి కాలనీ నివాసులు, కర్నూలు.

# ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం



నందవరం, ఆగస్టు 8 (పల్లె వెలుగు): నందవరం మండలం కనకవీడు గ్రామంలో ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు 28వ బూత్ పరిధిలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సూపర్ సిక్స్ పథకాలు, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే మహిళల సంక్షేమం, మహిళలకు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, వివిధ పథకాల ద్వారా కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. పథకాల గురించి తెలుసుకున్న మహిళలు, ప్రజలు సంతోషం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాంబాబు, ఈరన్న, దేవదాసు, మలకన్న, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 8 : ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీదారులు సమర్పించే దరఖాస్తులు మళ్లీ రిపీట్ అవుతూ ఉన్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? సమస్యల పరిష్కార విషయంలో మీరు శ్రద్ధ వహించడం లేదు. ఈ విషయంపై ఇలాగే వ్యవహరిస్తే నీపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంపీ డివో గాయత్రి పై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రజలు తమ సమస్యలను పరిష్కార వేదికలో ప్రస్తావించినప్పుడు వాటి పట్ల సానుకూలంగా స్పందించాలి. ఈ విషయంలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు అంటూ కలెక్టర్ ఎంపీడీవో పై ఆగ్రహించినట్లుగా తెలుస్తోంది. బండి ఆత్మకూరు మండలంలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. సమస్యలు అధికారుల దృష్టికి వచ్చినప్పుడు ఆ ప్రాంతాన్ని సందర్శించడం, సమస్య పరిష్కారం అయ్యింది అంటూ ఫైల్ ను క్లోజ్ చేయడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంది. సమస్యలు పరిష్కరించినప్పుడు పరిష్కార వేదిక ఎందుకంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో చిన్నపాటి సమస్యలు కూడా ఆమె దృష్టికి వచ్చాయి. బండి ఆత్మకూర్ వీకర్ సెక్షన్ ఈ కాలనీలో రెండు సంవత్సరాల క్రితం డ్రైనేజీ కాలువను నిర్మించారు. విచిత్రం ఏమిటంటే రోడ్డుకు రెండు వైపులా డ్రైనేజీ నిర్మించాల్సి ఉండగా అధికారులు ఒకవైపు మాత్రమే డ్రైనేజీని నిర్మించారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తెచ్చిన ప్రయోజనం శూన్యం. బండి ఆత్మకూరు నుండి ఎర్రగుంట్ల మీదుగా వెళ్లే రోడ్డు మార్గం గుంతలమయంతో అస్తవ్యస్తంగా మారింది. సీజన్లో ఈ ప్రాంతం నుండి రైతులు ధాన్యం తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పిజిఆర్ఎస్ ( ఎన్ ఎన్ డి 202604 131778) రైతులు ఫిర్యాదు చేశారు. అయితే ఈ మార్గాన్ని పరిశీలించిన అధికారులు రోడ్డు బాగానే ఉందంటూ దరఖాస్తులను క్లోజ్ చేశారు. గ్రామంలో పందుల సంచారం అధికంగా ఉందని, వాహనదారులకు పందులు అడ్డుపడుతూ ఉండటం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఫిర్యాదు చేశారు. గ్రామంలో చెత్తాచెదారాన్ని ఎత్తివేయకుండా ఎక్కడికక్కడ అంటూ పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కాంపౌండ్ బయటకు ఉన్న కారణంగా ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని పి జి ఆర్ ఎస్ ( ఎన్ ఎన్ డి 20260041321391) 2026 ఏప్రిల్ 13న పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ఎలాంటి చర్యలు లేవు. గ్రామంలోని కుమ్మరిపేటలో 12 సంవత్సరాల నుండి రోడ్డుపై నీరు నిల్వ ఉంటుంది. ఈ విషయంపై( ఎన్ ఎన్ డి 202506022422) ద్వారా ఫిర్యాదు అందింది. అధికారులు ఈ విషయంపై రావడం పోవడం తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. లింగాపురం గ్రామంలో ముస్లింలు ఎవరైనా వ్యక్తులు చనిపోయినప్పుడు స్మశాన వాటికకు తీసుకొని వెళ్లాలంటే గ్రామంలోని గుంపెన వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. ఈ కారణంగా ముస్లిం సోదరులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కారణానికి

# అక్యుప్రెషర్ ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా ప్రారంభం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో "ఆరోగ్యమే మహాభాగ్యం.. ప్రజా ఆరోగ్యమే లక్ష్యం" అనే ప్రాథమిక సూత్రంతో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (ఖజీఫ్) ఆధ్వర్యంలో శనివారం కర్నూలు నగరం, కృష్ణానగర్‌లోని అక్యుప్రెషర్ వైద్యశాలలో ఉచిత మెగా అక్యుప్రెషర్ వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఖజీఫ్ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్, వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరానికి ప్రసిద్ధ అక్యుప్రెషర్ హెల్త్ అడ్వైజర్లు షేక్ ఖాసీం (నెల్లూరు), డాక్టర్ ఎం.ఎం.డి. ఖాసీం (కర్నూలు) ముఖ్య అతిథులుగా హాజరై రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు.

జీవనశైలి మార్పులతోనే పూర్తి ఆరోగ్యం:

ఈ సందర్భంగా హెల్త్ అడ్వైజర్లు మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం, సరైన నిద్ర లేకపోవడం మరియు జంక్ ఫుడ్ (పిజ్జాలు, బర్గర్లు) అలవాట్ల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వకాలంలో చెప్పులు లేకుండా నడవడం వల్ల అడుగులలోని ప్రెషర్ పాయింట్స్ ఉత్తేజితమై రక్తప్రసరణ బాగా జరిగేదని గుర్తుచేశారు. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, రాత్రివేళల్లో మేల్కొని ఉండటం వల్ల శరీరంలో వ్యర్థాలు పేరుకుపోయి హార్ట్ అటాక్, బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తున్నాయని హెచ్చరించారు.

మందులు లేని సహజ చికిత్స:

శరీరంలోని ప్రెషర్ పాయింట్లను ప్రత్యేక యంత్రాల ద్వారా గుర్తించి, ఎలాంటి మందులు మరియు సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధులను ఎలా నయం చేసుకోవచ్చో ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా రోగులకు వివరించారు. రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, నడకకు కేటాయించాలని సూచించారు. డబ్ల్యూహెచ్‌వో (ఔనూ) అనుమతులతో టియాన్స్ కంపెనీ రూపొందించిన 'బ్లడ్ సర్క్యులేటరీ మసాజ్ మిషన్' ద్వారా రక్తప్రసరణను పునరుద్ధరించి, రక్తం గడ్డకట్టకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

వైద్య సేవల కోసం సంప్రదించండి:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృష్ణానగర్ (డాల్ఫిన్ బేకరీ ఎదురుగా) లోని అక్యుప్రెషర్ ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచారం కోసం 94407 38608, 80741 47472 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఈ వైద్య శిబిరంలో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు వి. విజయ్ కుమార్, కల్లూరు కార్యదర్శి లోకేష్, నాయకులు వై.వి. రెడ్డి, దామోదరం సంజీవయ్య, ఎన్.కే. మధు, పరమేష్, మాలిక్ బాషా, సురేష్, జర్నలిస్టులు శివ శంకర్, సుధాకర్, చాంద్ బాషా, మోహన్, రామకృష్ణ, జాకీర్ హుసేన్ తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం

## సాంక్షన్ లెటర్ అందజేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వర్షం, గాలివానల దాటికి విద్యుత్ స్తంభం విరిగిపడి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. బాధితుల సమాచారం మేరకు.. కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ పందిపాడు గ్రామానికి చెందిన మైతపు రామకృష్ణ ఆటో డ్రైవర్ గా జీవనం సాగించేవాడు. గత మే 23వ తేదీన కురిసిన వర్షంలో భారీ గాలివానలకు విద్యుత్ స్తంభం విరిగి ఆటోపై పడటంతో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటనతో నిరుపేద కుటుంబం జీవనాధారాన్ని కోల్పోయింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వం, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తరఫున రూ. 5 లక్షల ప్రమాద బీమాను మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి ఆధ్వర్యంలో మృతుని కుమారుడు వీ. మల్లికార్జునకు రూ. 5 లక్షల సాంక్షన్ లెటర్ (మంజూరు పత్రం) ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి దేవేందర్ రెడ్డి, శేఖర్ చౌదరి, పూల శివశంకర్, లక్ష్మణ యాదవ్, నాగరాజు, కే. అంజి, శ్రీనివాస్, కిరణ్ కుమార్, రాజశేఖర్, కాశపోగు అంజి, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 న జరుగు "జైల్ భరో"కార్యక్రమంలో

# రైతులు, కూలీలు, కార్మికులు పాల్గొనండి.

**☛కార్పొరేట్ కంపెనీల దోపిడీ నుండి దేశ రైతాంగాన్ని, కార్మికులను రక్షించండి.**

**☛భారత దేశ రైతులకు నష్టం కలిగించే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయండి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**



రుద్రవరం.పల్లె వెలుగు : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 10 తేదీన జరగబోతున్న జైల్ భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, కూలీలు అత్యధిక సంఖ్యలో పాల్గొనీ నంద్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా కార్యదర్శి టి రామచంద్రుడు కోరారు.

శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కరపత్రాలు పంచుతూ, సమావేశాలు జరుపుతూ రుద్రవరం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పందిర్ల పల్లెలో రైతులతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామచంద్రుడు మాట్లాడుతూ ఢిల్లీలో ఉద్యమం జరిగిన సందర్భంగా స్వామినాథన్ కమీషన్ సూచించిన విధంగా మద్దతు ధరలు నిర్ణయించి చట్టబద్ధత కల్పిస్తానని లిఖిత పూర్వకమైన హామీ ఇచ్చిన మోడీ మాట తప్పారని, అన్ని రకాల పంటలు పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై రుణభారంతో కృంగిపోతున్నారని, దేశంలో విత్తనాలు, ఎరువులు, మార్కెట్ లు, పురుగుమందులు, పంటల బీమా మొదలగు వాటన్నింటిలో ప్రభుత్వం బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం వల్ల దేశంలోని రైతులందరూ కార్పొరేట్ దోపిడీవల తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే అమెరికాతో పాటు ఇతర దేశాలతో స్వేచ్ఛ ఒప్పందాల పేరుతో ఎలాంటి షరతులు,పన్నులు లేకుండా అన్ని వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం వల్ల దేశంలో పంటలు పండించిన రైతులు గిట్టుబాటు ధర లేకుండా నష్టపోతున్నారు. అలాగే కార్పొరేట్ కంపెనీల వల్ల కార్మికులకు ఉన్న హక్కులు కోల్పోయి లేబర్ కోడ్ లు అమలు జరిగి, 8 గంటల పని విధానం లేకుండా చేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో కార్మికులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ ప్రజలందరూ స్వతంత్ర పోరాటం జరుగుతే, నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరించిన కార్పొరేట్ విధానాలకు, మరియు అమెరికన్ సామ్రాజ్య వాళ్ళ దోపిడీకి వ్యతిరేకంగా మరోమారు రైతులు ,కూలీలు కార్మికులు కలిసికట్టుగా పోరాడి తమ హక్కులు సాధించుకోవాల్సిన దుస్థితి మన కేంద్ర ప్రభుత్వం కల్పించింది. అందువల్లనే ఆగస్టు 10వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక రైతు సంఘాలు నిర్వహిస్తున్న జైల్ బరో కార్యక్రమం సందర్భంగా మన నంద్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న నిరసన ప్రదర్శనలో రుద్రవరం మండల రైతులు కూలీలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండల రైతు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎన్నికైన

# డాక్టర్ రవి కృష్ణ ను అభినందించిన వివిధ సంస్థలు.

**☛డాక్టర్ రవి కృష్ణ ను సత్కరించిన లయన్స్ క్లబ్, కళారాధన,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు,గత 30 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్న డాక్టర్ గుర్రాల రవికృష్ణ అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ డిస్ట్రిక్ట్ 316 జె వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా గత వారం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కళారాధన, లయన్స్ క్లబ్,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సేవలు విస్తృతం చేస్తామని, కళారాధన సాంస్కృతిక కార్యక్రమాలు, దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని, చిన్న వీధి వ్యాపారస్తుల ఉపాధి రక్షణ కోసం సహకరిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు,ఉపాధ్యక్షులు పోసిన సుబ్బారావు,కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రముఖ నాటక, సినీ, టీవీ నటులు ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్, కార్యదర్శి డి. సి. పి. శర్మ, కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, రామయ్య, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య, కార్యదర్శి రామలింగం, హనీఫ్ ఖాన్, వెంకటరావు,నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా , కార్యదర్శి మహేష్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీశైల జలాశయం నుంచి వచ్చే నీరు కేవలం తాగునీటి అవసరాలకే.

**● మూడు రిజర్వాయర్లకు నీటి నింపుదల తాగునీటి కోసమే. ● తాగునీటికి తొలి ప్రాధాన్యత. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. శ్రీశైలం జలాశయం నుంచి జిల్లాకు రానున్న నీటిని కేవలం తాగునీటి అవసరాల కోసమే వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటితో జిల్లాలోని మూడు రిజర్వాయర్లను తాగునీటి అవసరాల మేరకే నింపనున్నట్లు తెలిపారు. ప్రస్తుత జలాశయాల్లోని నీటి నిల్వలు, అందుబాటులో ఉన్న నీటి పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని సాగునీటికి లేదా పంటలకు నీటిని అందించే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

ప్రస్తుత నీటి లభ్యతను రైతులు, ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని కలెక్టర్ కోరారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, పంటల మార్పిడి విధానాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

తక్కువ నీటి లభ్యత పరిస్థితుల్లో రైతులను ప్రకృతి వ్యవసాయం, వైపు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రాంతానికి అనుకూలమైన పంటల ఎంపికపై రైతులకు శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సహకారం అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.






**'రైతన్నా నీకోసం - ఎల్‌నినో కాంబ్యాట్' ద్వారా అవగాహన**

రైతన్నా నీకోసం - ఎల్‌నినో కాంబ్యాట్' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు, తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుపై ప్రతి రైతుకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా నిరంతరం సలహాలు, సూచనలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటిని సాగునీటికి కాకుండా కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించనున్నందున ప్రజలు, రైతులు నీటిని పొదుపుగా వినియోగించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికతో నీటి నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఇంటింటికీ సంక్షేమం, అభివృద్ధి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, ఆగస్టు 08 (పల్లె వెలుగు దినపత్రిక) అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తూ సమగ్ర అభివృద్ధిని వేగవంతం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని 10వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఆయన డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలను పలకరించి ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పింఛన్ల పెంపు, తల్లికి వందనం, దీపం-2 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ రాజమండ్రి నగర అభివృద్ధే లక్ష్యంగా నిధులు కేటాయించి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం అక్కడ కోలాటం కార్యక్రమాన్ని ప్రారంభించి తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## హామీలు నెరవేర్చే వరకు ఆందోళనలు ఆగవు



రాజమహేంద్రవరం, ఆగస్టు 08 (పల్లె వెలుగు దినపత్రిక) కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు ఆగబోవని మాజీ ఎంపీ, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్చార్జి మార్గాన్ని భరత్ రామ్ స్పష్టం చేశారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని, నిరుద్యోగ భృతి విడుదల చేయాలని, డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం మోరంపూడి జంక్షన్ ఫ్లైఓవర్ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. సాయంత్రం దీక్ష విరమణ సమయానికి వైసీపీ రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విచ్చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వ విధానాలకు నిరసనగా మోరంపూడి జంక్షన్ వద్ద మార్గాన్ని భరత్ రామ్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రోడ్డుపై బైఠాయించి పార్టీ శ్రేణులతో కలిసి భారీ మానవహారం నిర్వహించారు. దీనితో ఫ్లైఓవర్ ఇరువైపులా పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని, మెడికో ప్రియాంక ప్రమాదానికి కారకులను శిక్షించాలని, మోరంపూడి ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు నిర్మించాలని నినాదాలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని మార్గాన్ని భరత్ హెచ్చరించారు

## విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలి

## ! ఎంపీ సీ.ఎం రమేష్‌కు వినతిపత్రం అందజేత

అనకాపల్లి, ఆగస్టు8 (పల్లె వెలుగు దినపత్రిక):ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగంలో 1999 నుండి 2004 మధ్య కాలంలో నియమితులైన ఉద్యోగులకు జీపీఎఫ్ మరియు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (1104) గట్టిగా డిమాండ్ చేసింది. ఈ మేరకు ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ గా మార్పులు చేసి పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ రూపొందించిన వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ... అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ని వారి క్యాంప్ కార్యాలయంలో యూనియన్ నాయకులు నేడు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఏపీఎస్ఈబీ విభజన అనంతరం ఏర్పాటైన ప్రభుత్వ యాజమాన్యం లో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమకూ పాత పెన్షన్ విధానం వర్తింపజేసి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## డీఎస్సీ లో జరిగిన అవినీతిపై తక్షణమే సీబీఐ విచారణ జరపాలని

అనకాపల్లి, ఆగస్ట్8(పల్లె వెలుగు దినపత్రిక) అనకాపల్లి జిల్లా మండల కేంద్ర మాడుగుల లో డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అవినీతిపై తక్షణమే సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ, మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యం లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈకార్యక్రమానికి అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి సంఘీభావం తెలిపారు. మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలు, జీవోలు మార్పు, స్పోర్ట్స్ కోటా అవకతవకలపై సమగ్ర విచారణ జరగాలి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి. నిరుద్యోగులకు బకాయి ఉన్న రూ. 78,000 మరియు ప్రతినెల రూ. 3,000 నిరుద్యోగ భృతిని వెంటనే విడుదల చేయాలి. చదువుకుంటున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు ఈ ఆందోళనలు ఆగవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర మహిళా విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ, పార్లమెంట్ పరిశీలకులు శోభా హైమవతి, నియోజకవర్గ పరిశీలకులు పైల శ్రీనివాస్ రావు, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ర్యాలి శ్రీ జగన్మోహినీ కేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు

ర్యాలి, ఆగస్టు 08 (పల్లె వెలుగు దినపత్రిక) ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహినీ కేశవ, గోపాల స్వామి వారి దేవస్థానంలో శనివారం శ్రీ స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆలయానికి విరాళాలు సమర్పించారు. పెదతాడేపల్లి వాస్తవ్యులు కందిగిరి చంద్రశేఖర్, రత్నమాల దంపతులు స్వామివారిని దర్శించుకుని అన్నదాన పథకం నిమిత్తం రూ. 2,501, ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 2,501 చొప్పున మొత్తం రూ. 5,002 విరాళంగా అందజేశారు. అలాగే గుజరాత్ వాస్తవ్యులు యర్రాప్రగడ అజయ్ మౌద్గల్య, బంగారు లక్ష్మి అనూష దంపతులు స్వామివారిని దర్శించుకుని అన్నదాన పథకానికి రూ. 5,116 విరాళంగా ఇచ్చారు. విరాళాలు అందించిన దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా, కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు



# బిజినెస్

## పోకో ఎం8 పవర్ ఫోన్ విడుదల..

**మీడియం బడ్జెట్‌లో పవర్‌ఫుల్ బ్యాటరీ, అమోలెడ్ డిస్‌ప్లే**




చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ పోకో నుంచి తాజాగా మీడియ బడ్జెట్‌లో 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదలైంది. పోకో ఎం8 పవర్ పేరుతో ఈ నెల 3న ఈ ఫోన్ విడుదలైంది. ఆగష్టు 7నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో సేల్‌కు అందుబాటులో ఉంది. పవర్‌ఫుల్ బ్యాటరీ, అమోలెడ్ డిస్‌ప్లే వంటి ఫీచర్లున్నాయి. బ్లాక్, గ్రీన్, బ్లేజ్ ఆరెంజ్ కలర్స్‌లో లభ్యం. కీలక ఫీచర్లివి.6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, 1,800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 4 జనరేషన్ 4 ప్రాసెసర్, యూఎఫ్ఎస్ 2.2, 8,000 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ సెల్ బ్యాటరీ, 45 వాట్స్ వైర్డ్ ఛార్జింగ్, 22.5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్ బేస్డ్ హైపర్ ఓఎస్3, నాలుగేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్లపాటు సెక్యూరిటీ అప్‌డేట్స్, ప్లాస్టిక్ ఫ్రేమ్ బ్యాక్ కవర్, ఐపీ 65 రేటింగ్, 8.4 ఎంఎం థిక్‌నెస్, 225 గ్రామ్స్ బరువు, 50 ఎంపీ రేర్ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఫుల్ హెచ్‌డీ వీడియో రికార్డింగ్, 6జీబీం128 జీబీ (ధర రూ.24,999), 8జీబీం128 జీబీ (ధర రూ.27,999). డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు వర్తిస్తాయి.

## అమ్మకాల్లో దూసుకెళ్తోన్న మారుతి సుజుకి డిజైర్..

**-ఎస్‌యూవీల జోరులోనూ తగ్గని క్రేజ్!**

భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో ప్రస్తుతం ఎస్‌యూవీలకు భారీ డిమాండ్ కొనసాగుతోంది. వినియోగదారులు ఎక్కువగా కాంపాక్ట్, మిడ్-సైజ్ ఎస్‌యూవీల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ.. సెడాన్ కార్లకు కూడా ఆదరణ ఏ మాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా మారుతి సుజుకి డిజైర్ తన సెగ్మెంట్‌లో బలమైన అమ్మకాలను నమోదు చేస్తూ మరోసారి తన సత్తాను చాటుతోంది.

మంచి మైలేజ్, తక్కువ నిర్వహణ వ్యయం, విశాలమైన ఇంటీరియర్, ఆకర్షణీయమైన డిజైన్, రీసేల్ విలువ వంటి అంశాలు డిజైర్‌కు ప్రధాన బలంగా మారాయి. దీనికి తోడు మారుతి సుజుకి బ్రాండ్‌పై ఉన్న నమ్మకం, దేశవ్యాప్తంగా విస్తరించిన సర్వీస్ నెట్‌వర్క్ కూడా కస్టమర్లను ఈ కారు వైపు ఆకర్షిస్తున్నాయి.

**నాలుగు నెలల్లోనే దాదాపు 90 వేల యూనిట్లు**

FY27లో ఏప్రిల్ నుంచి జూలై మధ్య కాలంలో మారుతి సుజుకి డిజైర్ మొత్తం 89,816 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. అంటే కేవలం నాలుగు




నెలల్లోనే దాదాపు 90 వేల మంది కస్టమర్లు ఈ సెడాన్‌ను ఎంచుకున్నారన్నమాట.

ఇక ఫీ26 మొత్తం అమ్మకాలను పరిశీలిస్తే డిజైర్ 2,29,130 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఎస్‌యూవీలకు పెరుగుతున్న ఆదరణ మధ్య కూడా ఈ స్థాయి అమ్మకాలను సాధించడం డిజైర్‌కు ఉన్న మార్కెట్ డిమాండ్‌ను తెలియజేస్తోంది.

**డిజైర్‌కు ఎందుకు ఇంత డిమాండ్?**

మారుతి సుజుకి డిజైర్‌ను కొనుగోలు చేసే కస్టమర్లలో ప్రధానంగా రోజువారీ ప్రయాణాలకు తక్కువ ఖర్చుతో కూడిన కారును కోరుకునే వారు ఎక్కువగా ఉంటారు. ఈ కారు మంచి మైలేజ్ అందించడంతో పాటు నిర్వహణ ఖర్చు కూడా సాధారణంగా అందుబాటులో ఉండటం వినియోగదారులకు కలిసొచ్చే అంశం.

అలాగే కుటుంబ అవసరాలకు సరిపోయే విధంగా క్యాబిన్‌లో మంచి స్థలం అందుబాటులో ఉంటుంది. నగరాల్లో రోజువారీ ప్రయాణాలు, ఆఫీస్ కమ్యూట్‌తో పాటు కుటుంబంతో కలిసి లాంగ్ డ్రైవ్‌లకు కూడా డిజైర్‌ను వినియోగించుకోవచ్చు.

మరోవైపు మారుతి సుజుకి కార్లకు దేశవ్యాప్తంగా ఉన్న సర్వీస్ సెంటర్లు కూడా అదనపు ప్రయోజనంగా నిలుస్తున్నాయి. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ సర్వీస్ సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల కారు నిర్వహణ విషయంలో వినియోగదారుల్లో నమ్మకం పెరుగుతోంది.

## నయా పల్సర్ వచ్చింది

**గరిష్ఠ ధర రూ.1.42 లక్షలు**

పూణె,

బజాజ్ ఆటో.. దేశీయ మార్కెట్‌కు నయా పల్సర్‌ను పరిచయం చేసింది. పల్సర్‌ను విడుదలై 25 ఏండ్లు పూర్తైన సందర్భంగా పల్సర్ ఎన్160 ఎస్, ఎన్160 ఎస్ఎస్ మాడళ్లను తీసుకొచ్చింది. వీటిలో ఎన్160 ఎస్ ధర రూ.1,33,511గా, ఎన్160 ఎస్ఎస్ ధరను రూ.1,42,585గా నిర్ణయించింది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. కేవలం 4.5 సెకండ్లలో 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ బైకులో గూగుల్ మ్యాప్ మిర్రరింగ్‌తో కూడిన 5 టీఎఫ్‌టీ ఉన్నది. ఇలాంటి టెక్నాలజీ అందుబాటులో ఉన్న తొలి దేశీయ స్పోర్ట్స్ బైకు ఇదే కావడం విశేషం.



# స్పోర్ట్స్

## టీమిండియాకు గాయాల బెడద

శ్రీలంక పర్యటనలో ఉన్న టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో ఈ పర్యటనకు దూరం కాగా.. జాగా ఈ జాబితాలో సాయి సుదర్శన్ చేరాడు. కాలి బొటన వేలి గాయంతో ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. భారత్-ఏ తరఫున శ్రీలంక-ఏతో జరిగిన సిరీస్‌లో సాయి సుదర్శన్ కాలి వేలికి గాయమైంది. అయినా శ్రీలకంతో రెండు టెస్టల సిరీస్‌కు సాయి సుదర్శన్‌ను ఎంపిక చేసిన సెలెక్టర్లు.. ఫిట్‌నెస్ నిరూపించుకుంటే సిరీస్‌లో కొనసాగుతాడని తెలిపారు. అయితే తాజాగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో సాయి సుదర్శన్ గాయం తగ్గలేదని తేలింది. దాంతో అతను ఈ సిరీస్ మొత్తానికి దూరం కావాల్సి వచ్చింది. అయితే సాయి సుదర్శన్ దూరమవ్వడంపై బీసీసీఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఆ సమయంలోనే అతనికి రిప్లేస్‌మెంట్‌గా మరో ఆటగాడిని ఎంపిక చేయవచ్చు. సాయి సుదర్శన్ స్థానంలో తెలుగు తేజం షేక్ రషీద్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని




గుంటూరు జిల్లాకు చెందిన షేక్ రషీద్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మెరుగైన రికార్డ్ ఉంది. ముఖ్యంగా టాపార్డర్ బ్యాటర్‌గా అతని రికార్డ్స్ మెరుగ్గా ఉన్నాయి. ఇప్పటి వరకు 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షేక్ రషీద్ 46.64 సగటుతో 1959 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇటీవల శ్రీలంక-ఏ జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లోనూ షేక్ రషీద్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 63, 20, 45 పరుగులతో రాణించాడు. అయితే షేక్ రషీద్‌కు సర్ఫరాజ్ ఖాన్‌తో పోటీ నెలకొంది. అయితే ఐపీఎల్ తర్వాత సర్ఫరాజ్ ఖాన్ ఎలాంటి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడలేదు. సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం లభిస్తుంది. సెలెక్టర్లు సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు షేక్ రషీద్ పేర్లను సాయి సుదర్శన్‌కు రిప్లేస్‌మెంట్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రుతురాజ్ గైక్వాడ్ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

## వామప్ మ్యాచ్‌లో పోరాడుతోన్న భారత్

శ్రీలంకతో రెండు టెస్టల సిరీస్‌కు సన్నాహకంగా జరుగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత్ పోరాడుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 90 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగులు చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. భారత్ ఇంకా శ్రీలంక కంటే 6 పరుగుల వెనుకంజలో ఉంది. రెండో రోజు ఆటలో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. విశ్వ ఫెర్నాండో వేసిన తొలి ఓవర్ రెండో బంతికే యశస్వి జైస్వాల్(0).. దిలుమ్ సుదీర్‌కు క్యాచ్ ఇచ్చి సిల్వర్ డక్‌గా వెనుదిరిగాడు. వైడ్‌బాల్‌ను వెంటాడి మరీ మూల్యం చెల్లించుకున్నాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో పాటు, దేవదత్ పడిక్కల్ ఆచితూచి ఆడి రెండో వికెట్‌కు 96 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీకి చేరువైన కేఎల్ రాహుల్(40)ను నువాంత క్లీన్ బౌల్డ్ చేశాడు.రవీంద్ర జడేజా సాయంతో ఇన్నింగ్స్‌ను



ముందుకు నడిపించిన దేవదత్ పడిక్కల్ 121 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఆ మరుసటి బంతికే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దాంతో క్రీజులోకి రిషభ్ పంత్ వచ్చాడు. కానీ అతను ఐదు బంతుల్లో 2 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్ కూడా ఆ కాసేపటికే క్యాచ్ ఔటయ్యాడు. ఈ ఇద్దరినీ స్పిన్నర్ రమేష్ మెండీస్ పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 174 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జడేజా, మానవ్ సుతార్ జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 76 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ అనంతరం రవీంద్ర జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. కుల్దీప్ యాదవ్(1) గాయంతో తప్పుకున్నాడు. మహమ్మద్ సిరాజ్(1) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సరాన్ష్ జైన్(22) పరుగుల తర్వాత రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. దేవదత్ పడిక్కల్ తిరిగిన బ్యాటింగ్‌కు వచ్చాడు. గుర్నూర్ బ్రార్‌తో కలిసి అతను రెండో రోజు ఆటను ముగించాడు.

## ట్రావిస్ హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్

**వరుసగా రెండో ఏడాది హెడ్ కైవసం**



ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్ వరించింది. ఆస్ట్రేలియా అత్యున్నత పురస్కారమైన అలన్ బోర్డర్ మెడల్‌ను వరుసగా రెండో ఏడాది కూడా ట్రావిస్ హెడ్ కైవసం చేసుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డుల కార్యక్రమంలో దిగ్గజ కెప్టెన్ అలన్ బోర్డర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అందుకున్నాడు. దాంతో వరుసగా రెండో ఏడాది అలెన్ బోర్డర్ మెడల్ అందుకున్న ఐదో ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు అయిన రికీ పాంటింగ్, మైఖేల్ క్లార్క్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ సరసన చేరాడు.ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం జరిగిన ఓటింగ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందడం గమనార్హం. తన సహచర ఆటగాడు, ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 152 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి తృటిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును కోల్పోయాడు. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 150 ఓట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 2025 జనవరి 29 నుంచి 2026 జనవరి 8 వరకు ఉన్న ఓటింగ్ వ్యవధిలో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు.గతేడాది ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్లలో 30 మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. 1,437 పరుగులు సాధించి ఆసీస్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా యాషెస్ సిరీస్‌లో మూడు సెంచరీలతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇదే కార్యక్రమంలో షేన్ వాట్సన్ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ స్టార్క్, వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ మార్ష్, టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా టిమ్ డేవిడ్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ట్రావిస్ హెడ్.. అలన్ బోర్డర్ సమక్షంలో వరుసగా రెండోసారి ఈ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. అప్‌కమింగ్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్‌లపైనే తన పూర్తి దృష్టి ఉందని స్పష్టం చేశాడు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం, రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ

గోకవరం, ఆగస్టు 08 (పల్లె వెలుగుదినపత్రిక) ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన





హామీలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని బాధితుల సమస్యలను స్వీకరించారు. ఇదే వేదికపై రైతులకు రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశామని, రైతులకు భూమి హక్కు కల్పిస్తూ రాజముద్రల పాస్ పుస్తకాలు అందించడంతో పాటు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఇతర సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసి ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, ఎస్ వి ఎస్ అప్పలరాజు, స్టేట్ ఆర్య వైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమన్న దొర, మండల పార్టీ అధ్యక్షులు పిల్ల చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పురం శెట్టి శివాజీ, క్లస్టర్ ఇంచార్జ్ బద్దిరెడ్డి బాబి, దాసరి సీతారాం, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తుల సత్తిబాబు, మాజీ సర్పంచ్ విడుదల అర్జునరావు, గళ్ళ రాము, బోదిరెడ్డి సుబ్బారావు, సుమన్ సత్యం రాజా, ఎంపీటీసీ మరిసె అరుణ అప్పారావు, మండిగ గంగాధర్, ఎస్ బాబు, గుండా శివ, ఆచంట రాజు, సింగారియ్య, దిండి రాజు పాల్గొన్నారు

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



రాజమహేంద్రవరం, ఆగస్టు 08 (పల్లె వెలుగు దినపత్రిక) నగరపాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పార్టీ పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిసిసి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగం, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ తో కలిసి ఆయన మాట్లాడారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి ప్రకటించిన నూతన అర్బన్ జిల్లా కమిటీ సారధ్యంలో కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిగా, రాష్ట్రంలో వైఎస్ షర్మిళారెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ కమిటీ ఏర్పాటుకు సహకరించిన వైఎస్ షర్మిళారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే మూడు నెలలు కష్టపడి రాజమండ్రి కాంగ్రెస్ కంచుకోట అని నిరూపించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అమర్ జహా బేగం మాట్లాడుతూ దేశమంతా రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటోందని అన్నారు. అనంతరం మెడికో ప్రియాంక మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన తాడి సూరిబాబు, దేవత సుధాకర్, బత్తిన చంద్రరావు, టి.సంధ్యారాణి, యాళ్ల వెంకట్రావు, జె.రామలక్ష్మి, కె.ఐశ్వర్య లకు నియామక పత్రాలు అందించి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మోతా శారద, సాకా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన బలిరెడ్డి సత్యనారాయణ

విశాఖపట్నం, ఆగస్ట్ 8(ఆంధ్రప్రదేశ్ సమాచారం దినపత్రిక)విశాఖపట్నం విచ్చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే, ఏపీ శాసనసభ షెడ్యూల్డ్, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవిని విశాఖ పార్లమెంటరీ టీఎన్టీయూసీ అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ల సమస్యలపై చర్చించడంతో పాటు, అగనంపూడి ఏరియాలో అరుకు కాఫీ స్టాల్ ఏర్పాటుకు తగిన అనుమతులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించే దిశగా చర్యలు



తీసుకుంటున్నామని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం వర్తింపజేస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల్లో చేరే పిల్లలకు కూడా ఈ పథకం వర్తింపజేసి వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల రూపురేఖలు మారుతున్నాయని, అంగన్వాడీల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అంగన్వాడీ మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని, మృతి చెందిన అంగన్వాడీ టీచర్ల కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం మట్టి ఖర్చుల కింద రూ. 20,000 అందజేస్తున్నామని తెలిపారు. అలాగే వారి కార్యకలాపాల సౌలభ్యం కోసం స్మార్ట్ టూ సెల్ ఫోన్లు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. అంగన్వాడీల ఇతర సమస్యల పరిష్కారానికి కూడా తగిన సానుకూల చర్చలు జరుగుతున్నాయనిభరోసానిచ్చారుస్థానికంగా గిరిజన కార్పొరేషన్ షాపు పరిధిలో అరుకు కాఫీ స్టాల్ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే, నిబంధనల ప్రకారం తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# పేదల పక్షాన నిలిచేది టీడీపీ ప్రభుత్వమే ! వంగా దుర్గాబాబు

కాట్రేనికోన, ఆగస్టు 8(పల్లె వెలుగుదినపత్రిక):పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో తెలుగుదేశం



ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పేదల పక్షాన నిలిచే ఏకైక ప్రభుత్వం టీడీపీ యేనని కాట్రేనికోన మండల తెలుగు యువత అధ్యక్షుడు వంగా దుర్గాబాబు స్పష్టం చేశారు. 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం లో భాగంగా శనివారం కాట్రేనికోన గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు మరియు మండలటీడీపీ అధ్యక్షుడు చెల్లి సురేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు, పవన్, లోకేష్‌ల కృషితో రాష్ట్ర ప్రగతి: ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వంగా దుర్గాబాబు మాట్లాడతూ.. మహిళలకు పెద్దపీట వేస్తూ వారికి అండగా నిలిచి, అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు సైతం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో అభివృద్ధి దూకుడు: ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ శరవేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమన్నారు. పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు మరింత ఉత్సాహంతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పవిత్ర, బుజ్జి, శ్రీను, సుభాష్, భరత్ వర్మ, ప్రవీణ్ కుమార్‌తో పాటు కూటమి పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరుగా ఎంవీఆర్..

# సిబ్బంది ఇంట్లో చిన్నారి ధాస్విక్ జన్మదిన వేడుకల్లో సందడి!

అనకాపల్లి, ఆగస్ట్8 (పల్లె వెలుగుదినపత్రిక) పదవులు, హోదాల కంటే మనుషులు వారితో ఉండే అనుబంధాలే శాశ్వతమని బిజెపి నాయకులు, ఎంవీఆర్ ట్రస్ట్ అధినేత ముత్యాల వెంకటేశ్వర రావు (ఎంవీఆర్) మరోసారి నిరూపించారు. సాటి మనుషుల పట్ల ఆయన చూపించేఆప్యాయత, సిబ్బందిపై ప్రదర్శించే మమకారం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం ముదుర్తి గ్రామంలో శుక్రవారం ఓ అరుదైన దృశ్యం ఆవిష్కృత మైంది. ఎంవీఆర్ వ్యక్తిగత సిబ్బందిగా పనిచేస్తున్న గేదల నాగేష్ కుమారుడు 'ధాస్విక్' మొదటి పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంవీఆర్..ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా సామాన్యుడిలా కలిసిపోయారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా చిన్నారి ధాస్విక్ ను తన ఒడిలోకి తీసుకున్న ఎంవీఆర్, ప్రేమగా అక్షింతలు వేసి ఆయురారోగ్యాల



తో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసారా దీవించారు. అనంతరం అక్కడి కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించి, చిన్నారికి బహుమతులు అందజేశారు. తన వద్ద పనిచేసే సిబ్బందిని కేవలం ఉద్యోగులుగా కాకుండా, సొంత కుటుంబ సభ్యులుగా భావించే గొప్ప మనసు ఎంవీఆర్ సొంతం. ప్రతీ ఒక్కరి కష్టసుఖాల్లోనూ ముందుండి అండగా నిలిచే ఆయన గుణం స్థానికుల హృదయాలను గెలుచుకుంది. ఎంవీఆర్ రాకతో ముదుర్తిలోని వేడుక ప్రాంగణం ఒక్కసారిగా పండుగ వాతావరణాన్ని తలపించింది. తమ ప్రియతమ నాయకుడిని చూసేందుకు, పలకరించేందుకు అభిమానులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఆత్మీయ వేడుకలో ఎంవీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు, బిజెపి మండల నాయకులు, ముఖ్య అనుచరులు, అభిమానులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ప్రజాసేవతో పాటు మానవతా విలువలకు పెద్దపీట వేస్తున్న ఎంవీఆర్ శైలిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

# ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు సత్వరమే పరిష్కారం



జగ్గంపేట, ఆగస్టు 08 (పల్లె వెలుగు దినపత్రిక) ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రధాన లక్ష్యమని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. కాకినాడ జిల్లా జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వినతి పత్రాలు అందించారు. పెన్షన్ల మంజూరు, ఇళ్ల స్థలాలు, హౌసింగ్ లోన్లు, డ్రైనేజ్, తాగునీరు, రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన పలు సమస్యలను బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రామవరం అంబేద్కర్ కాలనీ వద్ద మెయిన్ రోడ్డు నిర్మాణంలో డ్రైన్ సౌకర్యం లేక వర్షపు నీరు నిలుస్తోందని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దళిత మహిళలు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన జ్యోతుల నెహ్రూ తక్షణమే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రోడ్డు పనులతో పాటు డ్రైన్ నిర్మాణం కూడా చేపట్టాలని ఆదేశించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన అంశాలపై అధికారులతో మాట్లాడి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తిరుమల రావు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్

కాతేరు/కాకినాడ, ఆగస్టు 08 (పల్లె వెలుగుదినపత్రిక) తిరుమల కాలేజ్ అధినేత నున్న తిరుమల



రావు సోదరుడు సురేష్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. రాజమండ్రి రూరల్ కాతేరులోని తిరుమల రావు నివాసానికి చేరుకున్న జ్యోతుల నవీన్, దివంగత సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుమల రావు కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ వెంట రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి జాస్తి వసంత్, ఉప్పలపాడు మాజీ సర్పంచ్ అడబాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రంగసామిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి మల్లాడి కృష్ణారావు

యానాం/పుదుచ్చేరి, ఆగస్టు 08 (పల్లె వెలుగు దినపత్రిక) పుదుచ్చేరి ముఖ్యమంత్రి



ఎన్.రంగసామిని ఆ రాష్ట్ర ప్రజాపనుల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుదుచ్చేరి ఎన్డీఏ ప్రభుత్వ మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో పాటు ఏడు ప్రధాన శాఖలు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రంగసామితో పాటు ఎన్డీఏ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రంగసామిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అంతకుముందు స్థానిక ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మంత్రి మల్లాడి కృష్ణారావుకు ముఖ్యమంత్రి రంగసామి ఆశీర్వాదాలు అందజేశారు

# శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా భారీ అన్నసమారాధన

యానాం, ఆగస్టు 08 (పల్లె వెలుగు దినపత్రిక) చారిత్రాత్మక శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి



శనివారం నిర్వహించే అన్నదాన సేవలో భాగంగా దాతల సహకారంతో సుమారు 1,400 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, స్వచ్ఛంద సేవకులు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు సుదర్శన్ శ్రీనివాస్, కాపుగంటి ప్రవీణ్, పృథ్వి, సుంకర రామచంద్రరావు, కోన వెంకన్నబాబు, కోన రామచంద్రరావు, బలగం గణేష్, కోన వెంకటేశ్వరి, పద్మ, లంక సాయి సహకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి రఘురామ వినోద్ ఆచార్యులు మాట్లాడుతూ ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మరికొందరు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు

# బీజేపీలో దాడి వీరునాయుడుకు కీలక బాధ్యత

అనకాపల్లి, ఆగస్ట్ 8(పల్లె వెలుగు దినపత్రిక): భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ధార్మిక




సెల్ కన్వీనర్‌గా దాడి వీరునాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ బాధ్యత అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాడి వీరునాయుడు మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు, బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుకు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. దాడి వీరునాయుడు ఎంపికపై బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక రంగంలో సేవలందిస్తున్న దాడి వీరునాయుడుకు బీజేపీ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం సంతోషకరమైన పరిణామమని అన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com